


## ⊕ పొట్లపూడిలో వృత్తపుణ్యానికి ఇద్దరు బాలుర దుర్మరణం

## ⊕ 1956 లో 5 వేలు విరాళమిచ్చారు- ఆత్మకూరు హైస్కూలో ఆ దాత పేరూలేదు-ఆ డబ్బూ అంతులేదు!

## ⊕ రాపూరుతాలూకాలో 10 కలరాచావులు

## ⊕ కనిగిరితాలూకాలో పాదయాత్ర

### పొట్లపూడి చావులు

పాపం! అమాయకులైన ఇద్దరుబాలురు వృత్తపుణ్యానికి ప్రాణాలు పోగొట్టుకున్నారు.

పొట్లపూడికి ఒక చెరువు వుంది. అది నిండితే మోకాటిలోతు వుంటుంది. అటువంటి లోతులేని చెరువులో ప్రమాదవశాత్తు పడి దుర్మరణం పాలయ్యారు ఈబాలురు. రోడ్డునానుకొని చెర్లో ఎవరో ఇటీవల ఇండ్ల దొబ్బో, తోటకో దేనికోగాని ప్రక్కనే నిలువెత్తు పతులు పెట్టి రోడ్డుకెవలుకు మట్టి పోసుకున్నారు. దానిమీద ఏదో చెట్టుచేమ కూడా వేసుకొంగవున్నారు. ఆ పతులు పెట్టిన ప్రదేశం పశువులు గిశువులు దిగే చోటు; వాటిని కడుక్కునే చోటుకూడా. ఈ బాలురిద్దరు ఆదివారం (19 తేది) సాయంత్రం చెరువుకు పశువులు తోలుకొని పోయారు; ఆ పతులున్న ప్రదేశం లోనే దింపారు, వారూదిగారు; అక్కడ పతులున్నాయనికాని, లోతనికాని ఆయా యక బాలురకు తెలియదు. మునిగిపోయి ఇదువురూ మరణించారు.

మరణించినవారిలో ఒక బాలునిపేరు దామరమడుగు హిమాద్రి, వయస్సు 14 సంవత్సరాలు; మరోబాలునిపేరు వందాకురి కోటీశ్వరరావు, వయస్సు 11 సంవత్సరాలు. ఈ దుర్మరణాలనుచూచి వారి తల్లిదండ్రులుకాదు, పూరంతా గగ్గోలుమన్నది. ఎవరేం చేయగలరు?- విధి కృతమది.

ఏమైనా చెరువును పూడ్చడం; అందులో రోడ్డుకు సమీపంగా అంతలోతు పతులు పెట్టడం సహించరాని విషయం. అయినా పొట్లపూడి ఇంత అఘాందరపాలై పోయిందేమిటి! —ఓ. వి.

### ఆత్మకూరు హైస్కూలు

ఆత్మకూరు జి. ప. హైస్కూలులో దిట్టమూరు వెంకటసుబ్బారెడ్డిగారి పేరుతో లేబొరేటరీ నిర్మించుటకు శ్రీ ముంగ

—కొరవ 7 వ పేజీలో

### "116 జతల ఎద్దులతో పూరేగించినమేము ఇప్పుడెందుకొద్దంటాం?"

### పెదచెర్లోపల్లి హెల్తుసెంటరు పడినపాట్లు

[కనిగిరి సమితిలోని పెదచెర్లోపల్లి సంఘటనకు సంబంధించి గతవారం మా వార్తపై రెండు జాబులు వచ్చాయి. ఒకటి ఆ ఆరోగ్యకేంద్రం పడినపాట్లను వివరించేది; రెండవది 16 తేది పరిణామాగికి విదారం తెలిపేది. ఇంత ప్రాధాన్యం ఇవ్వతగిన విషయంకాదు. అయినా మన పంచాయతీ రాజ్యంలో ప్రజాసమస్యలనేవి ఎంత స్వార్థ రాజకీయాలకు గురిచేయబడుతున్నాయో, బలిచేయబడుతున్నాయో అర్థం పలెచూపుతుంది ఈ ఆరోగ్యకేంద్రం కథ. అందువల్లనే సుదీర్ఘమైనదైనా దిగువ ఇస్తున్నాము. —సం.]

17-1-69 తేది జమీన్‌రైతు పత్రికలో పెదచెర్లోపల్లె ప్రాథమిక ఆరోగ్యకేంద్ర ప్రారంభోత్సవమును నిరోధించిన ప్రజల చర్యనుగురించి, దౌర్జన్యపూరితమైన-రౌతు-చర్యగా మీరు వ్యాఖ్యానించారు. దీనికి సంబంధించిన పూర్తివివరాలు తెలిసివుంటే మీరు ఆవిధంగా వ్యాఖ్యానించివుండరు. పైపెచ్చు వర్గరాజకీయాల ప్రభావమువల్ల ఈవిధంగా జరిగిందనికూడా జమీన్‌రైతు పాఠకులు, ప్రజలు అనుకోవడం సహజం. అందువల్ల ఈ ఆరోగ్యకేంద్రమునకు సంబంధించిన సమగ్రచరిత్రను సంక్షిప్తంగా వివరిస్తున్నాను.

—కొరవ 12 వ పేజీలో

**"Elections - Immediate"**

## కనిగిరి సమస్యలు

### జి. ప. ఛైర్మన్‌గారి జాబులు

జి. ప. ఛైర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డిగారు గతవారంలో శ్రీ ఆనం సంజీవరెడ్డిగారితోటి కనిగిరి తాలూకాలోని కొన్నిపూళ్ళు కాలినడకన తిరిగారట. ఆయాగ్రామాలకు పోయినప్పుడు కొన్ని సమస్యలు వారిదృష్టికి వచ్చాయి. మంచినీటి వసతి, విద్యుచ్ఛక్తి వగైరాలు. మన ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలక్షన్లకు సంబంధించిన కాగితాల అట్టమీద "Elections-Immediate" అని వ్రాసివుంటుంది. 'ఎన్నికలు-అతితొందరు' అని అర్థం. తొందరు అని వ్రాసినా అవి కదిలేది ఆ మామూలు నత్తనడకతోనే ననుకోండి. మన ఛైర్మెన్‌గారు అట్లాకాకుండ, కనిగిరినుండి వచ్చీ రాగానే తనదృష్టికి తెచ్చిన విషయాలపై అర్జంటుగా ఆయా కార్యాధికార్లకు, ముఖ్యమంత్రికికూడా జాబులు వ్రాసిపారేశారు. ఛైర్మెన్‌గారి ఈ చురుకుదనాన్ని చూచిన తర్వాత "Elections - Immediate" అనేమాట జ్ఞాపకానికొచ్చింది. ఈ సామ్యానికి అంతకంటే వేరే భావంలేదని మనవి.

చంద్రశేఖరరెడ్డిగారు వ్రాసిన జాబుల సారాంశాన్ని దిగువనిస్తున్నాము-


● కనిగిరి మంచినీటి పథకాన్ని గూర్చి ముఖ్యమంత్రిగారికి వ్రాశారు. స్కీము శాంక్షను అయినాకూడా, నిధులు విడుదల కానికారణంగా పని మొదలు పెట్టబడలేదని; అనవరిలోనే తాలూకాలో నీటిఎద్దడి ప్రారంభమైందని, వేసవిలో గడ్డుకాబోతుందని; 1969 ఏప్రెల్ అనుమతించగలమని ముఖ్యమంత్రిగారు ఇటీవల వచ్చినప్పుడు చెప్పివుండినారని; కొన్ని సౌకర్యాలు శక్షణం చేయవలసివుంటుంది

—కొరవ 11 వ పేజీలో


## పల్లెసీమను గుర్తుంచుకోండి

### భారతదేశానికి గ్రామాలే అయువుపట్టు.

గ్రామము నశిస్తే భారతదేశం కూడా నశిస్తుంది. ఇంకెంత మాత్రమూ అది భారతదేశంగా మనలేదు....



మహాత్మా గాంధి

